# M.A.L.D. GOVT. DEGREE & PG COLLEGE,

## GADWAL – 509125,

Jogulamba Gadwal Dist., Telangana State

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

## మన ఊరు-మన చరిత్ర

**MY VILLAGE** : Venkatapuram **MANDAL** : K.T. Doddi **DISTRICT** : Jogulamba Gadwal

## STUDENT STUDY PROJECT 2022-23

**SUBMITTED**

**TO**

**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**

&

**COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD**

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1. | B. Ranga Swamy. | 20033024129534 | B.A (H.E.P) |
| 2. | G. Purushotham | 20033024129580 | B.A (H.E.P) |
| 3. | C. Praveen | 20033024156506 | B.A (H.P.P) |
| 4. | PRABAKER | 20033024129530 | B.A (H.E.P) |
| | | | |

SUPERVISOR :

Sri. J. Bikya Naik :

(College Coordinator)

Sri. M H Nagabhushanam :

(Dist Coordinator)

Principal

Dr.D. Sreepathi Naidu, M.A, B.Ed, Ph.D.

# మన ఊరు మన చరిత్ర

తెలంగాణ రాష్ట్రంలోని ,

జోగులాంబ గద్వాలలోని

కాలూర్ తిమ్మన దొడ్డి మండలం

ఈ గ్రామము వెలసినది. కొన్ని ప్రాంతాల వారు నివాసం [బ్రతుకు దెరువు కొరకు] ఏర్పరుచుకున్నారు కొన్ని కుటుంబాలు జీవనోపాధి కోసం ఈ ప్రాంతంలో [పాటుపడటానికి తోడా పంటలు పండించుకొనే అనుకూలంగా ఉన్న ప్రాంతంలో ఈ మా ఊరు ఏర్పడింది]. నివాసం గట్టుకు పడమర వైపు విశాలమైన పొర భూమిలో బండ పైన నివాసం ఉన్నారు.

# దేవాలయాలు

* శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి

* చెంద్రయుడు

* పోకరయాయి

మా గ్రామంలో వెలిసిన దేవాలయాలు :-> వెంకటేశ్వర స్వామి,
చెంద్రయుడు వెలిసిన దేవుళ్ళు వారు మాత్రమే గ్రామంలో
ఉన్నారు. పోకరయాయి గ్రామానికి కొంతే గ్రామానికి దూరంలో
ఉన్నాడు. ఎందుకు అనగా, పోకరయాయి ఎంత దూరం
లో కొలుస్తారు. కానుక గ్రామానికి కొంతే దూరంలో
ఉంటున్నాడు, ఎందుకు అనగా గ్రామంలో ఉన్న
ఏ దేవుళ్ళు కూడా ఎంతో గుర్తించుకుంటా ఉన్నవారికి
ఉంచబడ్డ. అని
మాత్రమే గ్రామంలో ప్రత్యేకత
గ్రామంలో

# ఊరికి పేరు ఇలా వచ్చింది.

మాఊరు శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి పేరుమీదుగా ముందు మూడు అక్షరాలు తీసుకొని "పురం" పదం చేర్చడం వెంకట + పురం = వెంకటపురం అని ఈ పేరు వచ్చింది.

ఈ గ్రామం పురాతనంలో రాజుల కాలం నుంచి ఇక్కడ కొన్ని కుటుంబాలు నివాసం ఉన్నాయి సాగు చేయడానికి భూమి, వేట దానికి అడవులు పుష్కలంగా ఉండటంతో ఇక్కడ కొన్ని కుటుంబాలు ఏర్పాటు చేసుకున్నారు అలా కొన్ని సంవత్సరాల తర్వాత "వెంకటేశ్వర స్వామి కొలువైవుండటంతో వెంకటపురం" అనే పేరు రావడం జరిగింది. వెంకటపురం నాలుగు ఊర్ల మధ్యలో ఉత్తరాన పాగుంట, దక్షిణాన కొండాపురం, పడమరన ఇరికిచేడు, తూర్పున ఈర్లబండ అనే నాలుగు గ్రామాల మధ్య ఉన్నది. మా ఊరు గద్వాలకు 33 కిలో మీ. రాయచూరుకు 24 కిలోమీ. ఉన్నది. గద్వాల నుండి రాయచూరుకు వెళ్ళే దారిలో కొండాపురం బస్టాండ్ నుంచి మా ఊరుకు 6 కిలోమీటర్ల దూరంలో వెళ్ళాలి. మా ఊరు ప్రస్తుతం 7.3 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో జనసాంద్రత ఒకకిలోమీటరుకు 193 మంది ఉన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం

## చరిత్ర

రాయచూర్‌లోని "నాగభావి" లోని ఒక చాకలివ్యక్తికి శక్తిమంతగా కాంతితో వెంకటేశ్వర స్వామి కనపడినాడు. ఆ వ్యక్తికి ఆ కాంతి నుంచి వచ్చిన ధ్వని ద్వారా దేవుడు మాటలు [వెంకటేశ్వర స్వామి భయము చెందకు నేను ఇక్కడ ఉన్న నాకు ఈ నివాసం ఉండలేకున్న] "నన్ను తీసుకొని తూర్పు వైపున జత ఎద్దుల బండితో, ఈ ఊరి ప్రజలతో ఊరేగింపుతో వెళ్ళండి. ఎద్దుల బండి ఆగిన చోటున నేను కొలువైఉంటాను. అని ఆ వ్యక్తికి [చాకలి వ్యక్తికి ఇలా వివరించాడు] వెంగడు స్వామి / వెంకటేశ్వర స్వామి అన్నాడు

ఆ వ్యక్తి మరునాటి రోజు రాయచూర్ ప్రజలతో కలిసి జత ఎద్దుల బండితో ఊరేగింపుతో తూర్పు వైపునకు కొనసాగారు. రాయచూర్ నుంచి చంద్రబండ, అర్షనగిరి, ఇరర చేడు తాండ దాటుకొని వస్తుండగా ప్రజలు అలసిపోయి కొందరు కొందరు వెనకకు తగ్గడం జరిగింది.

అలాగే ఎద్దుల బండి ముందుకు కొనసాగింది. ఎద్దు లేకపోవడం లో మాటిమాటికి పక్కన బావిలో పడిపోతుండగా దేవుళ్ళు (వెంకటేశ్వర స్వామి, పరమేశ్వరుడు) ఇద్దరు కూడా ఆ బండి నుంచి మాయం అయి పక్కన ఉన్న బండరాయి పైన ప్రత్యక్షమ అయి పడమర వైపుకు పరమేశ్వరుడు గుట్టపైన కొలువు అయి ఉన్నాడు అలాగే తూరుపు వైపున గుట్టపైన వెంకటేశ్వర స్వామి కొలువు అయి ఉన్నాడు రాయచూరు ప్రజలు అక్కడే పూజలు ఏర్పాటు చేసి చిన్న పాటి గుడిని నిర్మించారు. పరమేశ్వరుడు ఉన్న గుట్టకు దగ్గర ఉన్న గ్రామ ప్రజలు పరమేశ్వరున్ని పూజలు పురస్కారాలు చేయడంతో ఆ ఊరికి పాగుంట పేరు రావటం జరిగింది.

ఆ ఊరి ప్రజలు ప్రతి సంవత్సరం చిన్న పాటి జాతర జరిపేవారు. అక్కడ ఒక ఏట గర్భవతి స్త్రీ పై ఎద్దుల బండి పోవటంతో అక్కడికక్కడే మరణించడంతో బిడ్డ కూడా తల్లి గర్భంలోనే మరణించడం జరిగింది. ఆ ఏటి నుంచి ఆ జాతర మా గ్రామం అయిన వెంకటాపురంలో జాతర జరగడం ఆనవాయిత్యం గా జరగడం ప్రారంభమైంది. అందుకు మా ఊరిలో జరిగే జాతరను పాగుంట జాతరగా పిలవడం జరుగుతుంది. ఆ ఏటి నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ చివరిలో అక్టోబర్ మొదటి వారంలో ప్రారంభమైంది.

ఈ జాతర ప్రత్యేకత పాగుడు స్వామి అని పిలవబడే వెంకటేశ్వర స్వామి వెంకటాపురం గ్రామం జాతర బ్రహ్మోత్సవాలు జరుగుట ప్రతి సం॥ జరగడం.

జాతర ప్రత్యేకత:- వంటకాలు, బండను, గజే కార్యక్రమం అలానా జాతరాలో పుదెం మరియు ముఖ్యంగా అమావాస్య రోజున రథాన్ని ఊరేగింపుతో రెండవ రోజు తేరు కూడా లాగడం ప్రతి సంవత్సరం సంస్కృతి కార్యక్రమాలతో తేరును ఊరేగింపు చేయడం జరుగుతుంది. వెంకటేశ్వర స్వామి గట్టు కింద నుంచి సంజీవరాయుడు (ఆంజనేయుడు) వరకు పాట భజనలతో టపాకాయలతోటం ఊరేగింపు యిస్తారు.

తేరు అలంకారణ:-

టెంకాయ దబ్బలతో, పూలతోటి, చెరుకు కొమ్మలతోటి మరియు దేవుని విగ్రహాలు అలాగే గరుడ విగ్రహాలతో అలంకరించి ఊరేగింపు చేయడం అనేది జరుగుతుంది.

వంటకాలు:-

భక్తులు ప్రతి సం॥రం ఎద్దుల బండ్లతో ట్రాక్టర్లతో ఆటోలు, జీపులు మొదలైన వాహనాలతో వచ్చి దేవుని కి నైవేద్యంగా దాసంగం ప్రసాదం పచ్చిపులుసు, కొత్త కుండలో నైవేద్యం వండి దేవునికి ఒకటే ఎద్దులతో పూజలు చేసే ప్రసాదాన్ని (వడంనా పదార్థాలు) నైవేద్యంగా పెడతారు.

ఇకపోతే ఆదివారం మాంసాహారం లేకుండాగా దేవునికి తీపి పదార్థాలతో మాత్రమే ప్రసాదాన్ని అందిస్తారు. ఆదివారం తప్ప మిగతా వారాలు దాసంగం పెట్టడం జరుగుతుంది.

## జాతరలో రైతు ల సంబరాలు:—

అమావాస్య నుంచి నాలుగవ రోజు ఎద్దుల పందెం ప్రారంభం అవుతుంది. మొదటగా రెండు పళ్ల జతల ఎద్దుల చిన్న పందెం ను లాగిస్తారు.

రెండవ రోజు, మూడవరోజు, నాలుగవ రోజు మరియు ఐదవ రోజు రైతు సంబరాలు ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి బహుమతి నుంచి ఏడు బహుమతులతో ఏర్పాటు చేస్తారు.

## దేవుని స్థలం:-

దేవుని స్థలం 60 ఎకరాల మేరకు ఉంది. అందులో గట్టు పైన గుడి ప్రాంగణం 6 ఎకరాలు ఉన్నది. 4 ఎకరాలు బండ స్థలం కు ఉన్నది. మిగతాది. కొంత భాగం కొట్టే కారుల ప్రాంగణం కొరకు ఉంది. మరి కొంత భూమి నాటకాలకు, మరి కొంత స్థలం గ్రామ ప్రకృతి వనం ఉన్నది 1 ఎకరం. ఈ విధముగా స్థలం ఉన్నది.

# వెంకటాపురం జనసాంద్రత.

| జనాభా | సంఖ్య |
|---|---|
| పురుషులు | 611 |
| స్త్రీలు | 599 |
| మొత్తం జనాభా | 1210 |

## మా గ్రామంలో కులాలు

| క్ర.సం | కులాల పేర్లు | కుటుంబాలు |
|---|---|---|
| 1 | యాదవ వాళ్ళు | 8 కుటుంబాలు |
| 2 | మున్నూరు కాపు | 7 కుటుంబాలు |
| 3 | బోయ వాళ్ళు | 6 కుటుంబాలు |
| 4 | నాయీ వాళ్ళు | 4 " |
| 5 | వడ్ల వాళ్ళు | 4 " |
| 6 | బ్రామన్లు | 1 " |
| | మొత్తం | 30 " |

మా గ్రామంలో 30 కుటుంబాలు ఉన్నాయి ఏ ఒక్క రోజు కుల వివక్షతా లేకుండా గా కలిసి కట్టుగా జీవిస్తున్నారు. మా ఊరి ప్రజలు.

యిగతా వారు అందరు రైతులే.

5 సం॥ నుంచి 22 సం॥ ఉన్న పిల్లలు, యువతులు విద్య ను పొందుతున్నారు. అలాగే

| క్ర.సం | కోర్సు | పిల్లల సంఖ్య |
|---|---|---|
| 1 | 1-5 class | 30 |
| 2 | 6-10 class | 15 |
| 3 | inter, national | 10 |
| 4 | degre | 6 |
| 5 | PG | 5 |
| | Total | 66 |

విద్యా వ్యవస్థ పై తెలుపబడిన విధంగా ఉన్నది.

కళాకారులు:-

తుమ్మల పాటయ్య కోలాట కళాకారుడు
వెంకటేశ్వర్లు కూడా కోలాట కళాకారుడు.
రామచంద్రుడు కోలాట కళాకారుడే.
మొదలైనవారు కోలాటలను కార్యక్రమాలను నిర్వహిస్తారు.

బద్దెలంటి నాగేంద్ర స్వామి పలకల కేలే కళాకారుడు
మరియు వాస్తు వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి.

ఉద్యోగస్తులు:-

మా ఊరులో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పటివరకు 3 మాత్రమే ఉద్యోగాన్ని పొందినా వ్యక్తులు.

1> గురురాజ రావు పటువారిగా ఉద్యోగాన్ని పొందిన 1st వ్యక్తి.
2> మరల స్థాయిలో ఉద్యోగాన్ని పొందిన వ్యక్తి పుల్లారెడ్డిగారు
3> టీచర్ ఉద్యోగాన్ని పొందిన వ్యక్తి యుగంధర్ రెడ్డి గారు.
4> టీచర్ ఉద్యోగాన్ని మొదట సారిగా పొందిన స్త్రీ
5> అంగనవాడి ఉద్యోగాన్ని పొందిన పద్మమ్మ ఒక వ్యక్తి స్త్రీ
6> భాస్కరరావు

మొత్తం ప్రభుత్వ ఉద్యోగులు పొందిన వారు 6 మంది.

ప్రైవేటు వ్యవస్థ

వివిధ వ్యవస్థలో 8 మంది పని చేస్తున్నారు.

# మా ఊరిలో పండే పంటలు

| పంటలు వాటి పేర్లు | ఎకరాలు |
| --- | --- |
| వరి | 600 - 800 |
| పత్తి | 150 200 |
| సెనగ | 100 - 150 |
| ఉల్లి | 100 - 120 |
| కంది పప్పు | 20 - 50 |
| మామిడితోటలు | 70 - 80 |
| జొన్నలు | 5 - 10 |

ఈ గ్రామంలో అనగా వెంకటాపురం లోని వరి, పత్తి, సెనగ, ఉల్లి, కందిపప్పు, జొన్నలు, మామిడి తోటలు మొదలైనవి రైతులు పండిస్తారు.

వరి :- సంవత్సరానికి రైతులు రెండు సార్లు పంటను సాగు చేసి ధాన్యాను రాయచూర్ జిల్లా అలాగే గద్వాల జిల్లాలకు తరలిస్తారు రాయచూర్‌కు ఎందుకంటే మా గ్రామానికి దగ్గరలో తగినా ధరతో కొనుగోలు చేస్తారు. అందుకని రాయచూర్ కు తరలిస్తారు. రెండు పంటలకు 20 టన్నుల నుంచి 30 టన్నుల వరకు వరిని పండిస్తారు.

పత్తి:- పత్తిని పేరభూములో వర్షపునీటికి అలాగా సాగు నీటితో 125 ఎకరాల నుంచి 200 ఎకరాలలో పత్తిని సాగు చేస్తారు ఎకరాకు 5 క్వింటాళ్లు పండిస్తారు. మొత్తం సం॥ 200 నుంచి 250 మళ్లం పండిస్తారు.

శెనగలు:- శెనగ వర్షపు కాలపు వేసవి కాలంలో దీనిని సాగు చేస్తారు. తక్కువ మోతాదులో దీనిని పండిస్తారు. 250 - 300 క్వింటాళ్లు శెనగలను తీస్తారు.

ఉల్లి:- 100-120 మళ్లలో దీన్ని సాగు చేయడం జరుగుతుంది 300 - 500 మళ్లలో క్వింటాళ్లు ఉల్లిని సాగు చేస్తారు.

కందులు:- ఈ పంటను వర్షపు నీటికి మాత్రమే సాగు చేయడం జరుగుతుంది 30 క్వింటాళ్ల నుంచి 40 క్వింటాళ్ల వరకు పండిస్తారు. 20 ఎకరాల నుంచి 50 ఎకరాల మళ్ల సాగు చేస్తారు. ఈ పంట వర్షపు నీటి పైన ఆధారపడి ఉంటుంది.

మామిడితోట:- మామిడి తోట మా గ్రామంలో సుమారు 80 ఎకరాలు ఉంటుంది. ఈ పంట సంవత్సరానికి ఒకసారి మాత్రమే తీస్తారు. మే నెలలో కోతకు రావటం దీని ప్రత్యేకత. ఇది 8వేల టన్నుల 10వేల టన్నుల వరకు మా ఊరి రైతులు సాగు చేయడం జరిగింది మామిడిపండ్లు సాగు చేయడానికి కారణం ప్రభుత్వ సహాయం

కొన్ని సం॥ మా చుట్టు ప్రక్కల ప్రాంతాలు మా గ్రామం ఎడారి గా మారే అవకాశం ఉన్నది అని ప్రభుత్వం హెచ్చరించడం జరిగింది. అందుకు ఎక్కువ మోతాదులో చెట్లను (అడవి) తోటల పెంపకం జరుగుతుంది. ఎడారి గా మారే అవకాశం లేకుండా ఈ విధంగా సాగు చేయడం జరుగుతుంది. దీనిద్వారా వర్షపాతం పెరుగుతుంది. ఉష్ణోగ్రత తగ్గుతుంది.

జొన్న :- 5 ఎకరాల నుంచి 10 ఎకరాల వరకు సాగుచేస్తారు. కేవలం వారి సంవత్సరం పొడవునా ఇతర ధాన్యాపు గింజలతో పాటు జొన్న గింజలను ఆహారం కొరకు నిల్వ చేసుకుంటారు.

ఈ పంట ఇంటి కనీస ఆహారం కొరకు మాత్రమే పండించడం జరుగుతుంది.

మా గ్రామంలో బావుల దగ్గర చెరువుల దగ్గర ఏరు దగ్గర చిన్న పాటిగా కూరగాయలను సాగు చేయడం జరుగుతుంది పాలకూర సాగు చేయడం జరుగుతుంది. కొత్తిమీర, తోటకూర, టమాట, మిర్చితోట, మకాయతోట, పుంటికూర, బెండకాయ. మొదలగునవి తోట కూరలు ఆకు కూరలు సాగు చేయడం జరుగుతుంది.

# మా ఊరిలో నీటి వసతి సౌకర్యం

| | |
|---|---|
| ఊటా సెలమ్ముల నీటి సౌకర్యం | 3 |
| బావులు నీటి సౌకర్యం | 108 |
| బోర్లు నీటి సౌకర్యం | 300లకు పైగా |
| కాలువ నీటి సౌకర్యం | 2 వైపుల |
| బోరింగ్ నీటి సౌకర్యం | 3 |
| చెరువు నీటి సౌకర్యం | 1 |
| కుంటల నీటి సౌకర్యం [వర్షపు నీరు] | 13 |
| చెక్ డ్యాములు | 2 |

## ఊటా సెలమ్ములు:-

బోడి పాండమ్మళ్ళ వారి పొలంలో ఊటా సెలమ్మ ఉన్నది. ఇది దాదాపు అర్థ ఎకరా నుంచి రెండు ఎకరాల వరకు నీటిని అందిస్తుంది. సాగు భూమి కి దీని కింది భాగంలో వరి పంటను సాగు చేస్తారు. దాదాపు ఆరు నెలలు పాటు నీటిని అందిస్తుంది.

అలాగే లింగమ్మల వారి పొలంలో, గుండువళ్ళ వారి, వేపకల వారి పొలంలో,

## చాదర బావులు :-

చాదర బావి తాటాకిరక బావి మంచి నీటి బావిగా ఉన్నాయి ఊరి మఢ్యలో, ఊరి బయట ఇవి మంచి నీటి బావులుగా ఉన్నవి. రాజుల కాలం నుంచి ఉండేవి.

## ఊర బావి :-

ఊర బావి ఊరికి పడమటి వైపున ఉన్న బావి మంచి కార్య క్రమాలకు చెడు కార్య క్రమాలకు ఈ బావి నీటిని వినియోగిస్తా -రు ఈ బావి ఆధ్వర్యంలో నాలుగు ఎకరాల పొలం సాగు చేయడం జరుగుతుంది.

## యాంచు బావి :-

వెంకటాపురానికి వెళుతుంటె దారికి ఆయున ఉంటుంది. ఈ బావి ప్రత్యేకత చుట్టూ రాతి కట్టడంతో నిర్మింత మై ఉంటు ది.

6 ఎకరాలకు నీటి సౌకర్యం అందిస్తుంది.

## స్థావర బావి :-

ఈ బావి పురాతనమైన బావి! వెంకటేశ్వరుడు, గొల్లడు [పరమేశ్వరుడు] తీసుకొని వస్తుండగా [రాయచూర్ వారు]

వస్తుండగా బావులు బావిలోకి దూకినాయి అని చెప్తారు ఇప్పటి కి ఆ బావిలోనా బావులు ఉండే కొన్ని వస్తువులు బావిలో ఉన్నట్లు చెబుతున్నారు. ఇది ఒకప్పుడు సాగు నీటిని అందిచాది.

ఈ విధంగా వెంకటాపురం గ్రామంలో 108 బావులు ఉన్నాయి దాదాపు 400 ఎకరాలకు పైగా నీటి సౌకర్యాన్ని కలిగి చేవి బోరు కాలువలు లేని సమయంలో వర్షం బావుల ద్వారానే పంటలు పండించేవారు

## బోరు :-

3 బోర్లు మా గ్రామంలో తాగు నీటి సౌకర్యాన్ని కలిగిస్తున్నాయి అలాగే మరియు దేవస్థాలం మనా నీటి సౌకర్యాన్ని కలిగిస్తున్నాయి మిగతా బోర్లు వ్యవసాయం కు నీటి సౌకర్యాన్ని అందిస్తున్నాయి 300 నుంచి 600 ఎకరాలకు నీటిని అందిస్తాయి.

## కాలువలు

ఇవి వ్యవసాయనికి నీటి వసతిని కలిగిస్తాయి 600 నుంచి 800 మధ్యలో ఎకరాలకు నీటిని అందిస్తాయి

## బోరింగ్ :-

ఇవి ఒకప్పుడు మంచి నీటి సౌకర్యాన్ని అందించేవి.

## చెరువు

మా గ్రామానికి పడమర వైపున చెరువు ఉన్నది. ఈ చెరువు

800 మీటర్ల పొడవు కలదు. దాదాపు 300 ఎకరాలకు సాగు నీటిని అందిస్తుంది. వెంకటాపురం రైతులకు పాగుడు రైతులకు ఈ చెరువు కింద సాగు నీటి లబ్ధి పొందుతున్నారు. ఈ చెరువు 800 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ఈ చెరువులో చేపల పెంప-కం కూడా జరుగుతుంది. కింది భాగం రైతులు రెండు పంటలు పండిస్తారు. (వరి)

కుంటలు:- మా ఊరి పొలిమేరలో 3 ఇంకుడు నీటి కుంటలు ఉన్నాయి. ఇవి వర్షపు నీటిని కిందికి పోకుండా నీటిని నిల్వ చేసి భూమిలోకి ఇంకి పోయేలా చేస్తాయి. దీని ద్వారా భూగర్భంలో నీటి శాతం పెరుగుతుంది. అలాగే నీటిని [illegible] తోడా [illegible] మా ఊరి పొలిమేరలో 2 ఉన్నాయి. ఇవి నీటి ప్రవాహాన్ని తగ్గిస్తూ భూమిని కోతకు గురి కాకుండా కాపాడుతున్నాయి.